# ఖననము..

## రాజీ మోహన్

సౌబాగ్యపురం –

ఆంద్రప్రదేశ్‌లో వున్న గ్రామాల్లో ఓ గ్రామం సౌబాగ్యపురంలో వున్న ప్రజలంతా దనవంతులు కారు అలా అని నిర్భాగ్యులూ కారు అన్ని గ్రామాల్లోలాగానే ఆ గ్రామంలో కూడా నాల్గు వర్గాల వారూ వున్నారు నాల్గు రకాల పార్టీల నాయకులూ వున్నారు వారు ఎలా చెప్తే అలా అనుసరించే అజ్ఞాన గొర్రెల్లాంటి జనులూ వున్నారు ఆ గ్రామంలో కావల్సినంత అజ్ఞానం దరిద్రం మూడత్వం వుందా? అంటే లేదు అనటానికి ఆస్కారంలేదు

ఆ గ్రామంలో!

అన్ని జాతులవారు ఎప్పుడూ కల్సే స్థలాలు రెండు ఒకటి ప్రబత్వ సారాయి దుకాణం (ప్రసాదు) దగ్గరున్న రావిచెట్టు దగ్గర రెండూ కరణం కామయ్య ఇంటి ముందు అక్కడే అన్ని విషయాలూ తెలుస్తాయ్!

కరణం కామయ్య!

ఆ గ్రామంలో కిరీటం లేని రాజు అని నిస్సందేహంగా చెప్పొచ్చు

కరణం కామయ్యే ఆ గ్రామానికి ఆయువు కామయ్య ద్వారానే ఆ గ్రామంలో పనులన్నీ జరుగుతాయి కామయ్య మాట ఎవరూ ఇంతవరకూ జవదాటలేదు కామయ్య ఆరు అడుగులు పొడుగు నల్లగా ఇనుప స్థంబంలా వుంటాడు ఖద్దరు మీద అబిమానం అనటానికి ఋజువుగా అతదెప్పుడూ ఖద్దరు దుస్తులే దరిస్తాడు దారాళంగా చుట్టలు కాలుస్తాడు

అప్పుడే బోజనం పూర్తిచేసి వసారాలో వున్న పడకుర్చీలో కూర్చుని తాపీగా చుట్ట కాలుస్తున్నాడు కరణం కామయ్య

అలా చుట్ట కాలుస్తూ వుండగానే కామయ్య ముందు ప్రత్యక్షమయ్యాడు నాగులు నాగులు పేరుకు తగ్గ మనిషి కరణంగారి పాలి కాపు మనిషిని వెంటాడే నీడలాగ – దేశానికి పట్టుకున్న కరువులాగ నాగులు ఎప్పుడూ కరణం వెనకే తిరుగుతూ వుంటాడు

దండాల్దొరా వినయంగా అన్నాడు నాగులు

వూఁ చుట్ట పొగ వదులుతూ అన్నాడు కామయ్య

తవఁరు నా ఇసయం నీళ్ళు నములుతూ అడిగేడు నాగులు

ఆఁ నీ విషయం ఆలోచించేన్రా నీ పెళ్లాం తప్పుచేసిందని ఎవరో అన్న మాట పట్టుకుని మూర్ఖంగా నీ పెళ్లాన్ని వొదిలేస్తావురా? శాంతంగా అడిగేడు కామయ్య

ఔన్దొరా! అది సెడిపోనాది దానొగ్గేస్తాను అర్చేడు నాగులు

ఒరే ఆవేశం నష్టానికి దారి చూపిస్తుంది నీ బార్య అమాయకురాలు నిదానించి ఆలోచించు

బాగా ఆలోచించేను బాబు తవఁరు నన్ను టౌనుకు పంపిన రేతిరి అది పెసిడెంటు గోరింటి కెళ్ళిందని తెల్సింది

ఆపరా నీ అదిక ప్రసంగం అది ప్రెసిడెంటు ఇంటికి వెళ్ళిందని తప్పుగా వూహించి దాన్ని వొదిలేస్తావా? నాగులు నువ్వు కాస్త ఆలోచించు కరణం నచ్చ చెప్పే దోరణిలో అన్నాడు

మీరెయ్యి సెప్పండి లచ్చ సెప్పండి అది సెడిపోయింది దానిమీద నాకు నమ్మకం పోయింది అది పెసిడెంటు గారింటికెళ్ళడం కాదు మర్నాడు పెసడెంటు నా యింట్లోంచి రావటం నా కళ్లారా సూసాను దొరా అది అబద్దం కాదు దొరా

దానొగ్గేస్తాను నాగులు కోపంతో వూగిపోతూ అన్నాడు

దాన్ని నువ్వు వొదిలేస్తే నువ్వు వూరొదిలి పోవాలి కఠినంగా అన్నాడు కరణం

బ్రహ్మాస్త్రానికి లొంగిన ఆంజనేయుడిలా కామయ్య మాటకు లొంగిపోయేడు నాగులు నీర్సంగా అడుగులు వేస్కుంటూ వెళ్ళిపోయేడు

* * *

రావయ్యా పంతులూ ఆదరంగా ఆహ్వానించేడు కరణం కామయ్య

వినయం అతడి సొత్తే అయినట్టు వినయంగా కరణానికి నమస్కరించేడు యగ్నేసం పంతులు

యగ్గేసం సన్నగా వెదురు గెడలా వుంటాడు మోచేతులు దాటని ఖద్దరు లాల్చీ దాని మీద ఖండువా నీర్కావి పంచ పెద్దాపురం ఢిరు చెప్పులు దరిస్తాడు కరణం కామయ్యకు ప్రాణస్నేహితుడు

ఏఁవిటోయ్! పంతులూ విశేషాలు చుట్ట అంటిస్తూ అడిగేడు కరణం

విశేషాలు మాట ఎలావున్నా మీకో విషయం చెప్పాలి జేబులు తడువుకుంటూ అన్నాడు యగ్గేసం

కామయ్య యగ్గేసానికి చుట్ట ఒకటి ఇచ్చేడు

మన వూరికొచ్చిన కొత్త బడిపంతుల్ని చూసేరా

చూస్తాలేవోయ్ నిర్లక్ష్యంగా అన్నాడు కరణం

మీరలా అంటే ఎలా కరణంగారు ఆ కుర్రకుంక యివేళ చెఱువు దగ్గర కన్పించి

వూఁ కన్పించి ఏవన్నాడు

ఏవన్నాడా? చెప్తా చెప్తా ఆ కుర్ర మేష్టరు యీ వూరి పిల్లల్ని బాగుచేస్తానన్నాడు అసలింతకీ ఎవన్నాడో తెల్సునా కరణంగారూ

చుట్ట పొగ రైలింజన్‌లా పైకి వొదులుతూ అన్నాడు యగ్గేసం

చెప్పవయ్యా అర్చేడు కరణం

అదేనండి! కరణంగారు ఎలిమెంటరి స్కూల్లో పిల్లలు కూర్చోడానికి బల్లలు లేవని ప్రబుత్వం ఇచ్చే గ్రాంటులు ఏమౌతున్నాయని నన్ను నిల్చీసి అడిగేడు యగ్గేసం

పంతులూ ఆ కుర్రకుంకకు నా సంగతి తెలీదు

పాపం ఈ వూరికి కొత్త అద్సరే నువ్వు వెళ్ళి నా మాటగా చెప్పు గ్రాంటులు బల్లల సంగతులు అనవసరం ఎల్లలొస్తే పాఠాలు చెప్పమను రాకపోతే మానేమను అతగాడు పాఠాలు చెప్పినా చెప్పకపోయినా నెల నెలా జీతం తీస్కోమను అనొసరంగా జోక్యం చేస్కోవద్దను కృష్ణుడు అర్జునుడికి బగవద్గీత బోదించినట్లుగా యగ్గేసానికి చెప్పేడు కరణం కామయ్య

యగ్గేసం అంతా విని గొంతు సవరించుకొని

అలాగే అలాగే మీరు చెప్పినట్లు చెప్తాను నిన్న మీకు మనవిచేసిన విషయం

నువ్వడిగిన సొమ్మేనా ఇస్తాను అని లోపలికి వెళ్ళి సొమ్ము తెచ్చి యగ్గేసానికిచ్చేడు

ఆ సొమ్మును దైవప్రసాదంలా అందుకున్నాడు యగ్గేసం

సొమ్ము సరిపోయిందా పంతులూ పడకుర్చీలో కూర్చుంటూ అడిగేడు

అమ్మమ్మా ఎంత మాట ఎంత మాట బ్రహ్మ రాతలోనైనా తప్పు వుంటుందేమో కానీ మీ మాటలోను మీరిచ్చిన సొమ్ములోనూ తప్పులు తేడాలు వుండవు బాబూ అన్నాడు యగ్గేసం

ఓ నవ్వు నవ్వేడు కామయ్య

ఆ నవ్వుకు యగ్గేసం అతన్తోపాటు ప్రకృతి అదిరిపోయింది

కొద్ది క్షణాలు నిశ్శబ్దం రాజ్యం ఏలింది

బాబూ ఈ వార్త విన్నారా

ఏఁవిటోయ్ వార్త

మన యాజులు

ఏవయ్యేడు కొంపదీసి చావలేదు కదా?

రామ రామ చచ్చింది ఆయన కాదండి


Raju

# ఖలునకు ....

"మరెవరయ్యా పంతులూ ...?"

"కామధేనువులాంటి ఆయనగారి ఆవు కుక్క కాటు వల్ల చచ్చిందండి!"

"అఁ ..." ఆశ్చర్యంతో నోరు తెరిచేడు కరణం కామయ్య.

చెప్పవలసిన చావు కబురు చల్లగా చెప్పి నిష్క్రమించాడు యగ్గేసం.

## 2

ప్రపంచంలో వున్నవి రెండు వర్గాలు. ఒకటి వున్నవాడు రెండు లేనివాడు. ఆ రెండు వర్గాల్లో రెండవ వర్గము యొక్క సంఖ్య ఈ ప్రపంచంలో హెచ్చు.

అలా లేని వాళ్ళలో అదే డబ్బులేని వాళ్ళలో ఒకడు సోములు. ఆ సోములుకు ఒకసారి ఒక అత్యవసరమైన అవసరం వచ్చింది. ఆ అవసరం డబ్బు అవసరం తెల్సినవాళ్ళని అప్పు అడిగేడు. వాళ్ళు లాక్కేత్తం దా కొమ్ము అన్నారు. నిరాశ చెందేడు సోములు. ఆ సమయంలోనే యగ్గేసం సోములుకు ఎదురయ్యేడు తన పరిస్థితి – అత్యవసర పరిస్థితి యగ్గేసానికి నివేదించుకున్నాడు.

అంతా విని యగ్గేసం ... వో సలహా ఉచితంగా ఇచ్చేడు. ఆ సలహా నచ్చితే ఆచరణంలో పెట్టుకోమన్నాడు.

సోములు దీర్ఘంగా ... సుదీర్ఘంగా ఆలోచించేడు. చివరకు ఆనందంగా అడుగులు వేసూ కరణం ఇంటికి వెళ్ళేడు.

కరణం సోములు గాథ విన్నాడు ...

'ఒరే సోములు ...' పిల్చేడు కామయ్య.

"బాబయ్యా ..." .

"నీకొచ్చిన కష్టం ... మరెవ్వరికీ రాకూడదురా – నువ్వడిగిన రెండు వేలు యిస్తాను. కానీ ... వూరికే యివ్వను ..."

"బాబయ్యా ఆ రెండు వేలుకు వడ్డీ యిత్తాను."

"నేను వడ్డీ వ్యాపారినా ... నేను నీలాంటి పేదవాడి దగ్గర వడ్డీ తీసుకోనురా ... నేను చెప్పినట్టు చెయ్యి ..."

"అట్టాగే సేత్తాను బాబు ... సెప్పండి ..."

"నువ్వున్న పెంకుటిల్లు తనఖా పెట్టు ..."

"అట్టాగే ఎడ్తాను బాబు" అన్నాడు సోములు.

అలా అనడం ఏఁవిటి పనులు అతి వేగంగా జరిగిపోయ్యేయి. సోములు చేత అయివేజా తనఖా పత్రం రాయించుకొని రెండు వేలు యిచ్చేడు ... రెండు సంవత్సరాలు తర్వాత తనకు రెండు వేలు అప్పు తీర్చమన్నాడు కామయ్య ... అలాగే అన్నాడు సోములు.

రెండు కేలండర్లు చిరిగిపోయేయి.

ఒక రోజు సూర్యుడు ఉదయించిన రెండు గంటల తర్వాత కరణం సోమయ్యను రమ్మని కబురు పెట్టేడు ... కబురు వెళ్ళిన వెంటనే కామయ్య యింటి ముందు ప్రత్యక్షమయ్యేడు సోములు.

'ఒరే ... నీకు నేను సొమ్ము ఇచ్చి రెండేళ్ళు అయింది నాకు అర్జంటుగా సొమ్ము అవసరం ... నువ్వు సొమ్ము రేపట్లో యివ్వాలి.

సోములు సమాధానం చెప్పలేదు. మౌనం వహించేడు.

"ఏరా ... ఏఁవంటావ్?" గద్దించాడు కరణం కామయ్య.

'సిత్తం ... ఓ నెలలో తమరిచ్చిన డబ్బు యిచ్చేస్తాను నానా కట్టంలో వున్నాను బాబయ్యా".

"నువ్వు నెలలో నా రెంతు వేలు యివ్వక్కర్లేదు ... ఓ పని చెయ్యి ...

"మీరు ఏది సెయ్యిమన్నా సేత్తాను బాబయ్యా ..."

"నీవున్న యిల్లు (అదే తనఖా పెట్టినది) నా పేర రాసేయరా ..." నెమ్మదిగా అన్నాడు కామయ్య.

"తమరికిల్లు యిచ్చేస్తే ... మేం ఎక్కడుంటాం బాబయ్యా"

"నువ్వు ... నీ పెళ్ళాం ... మా యింటి వెనక పాకలో వుండొచ్చు ... నీ పెళ్ళాం మా యింట్లో పన్చేస్కుంటుంది. నువ్వు మా పొలంలో పన్చేస్కుంటావు ... రేపు వుదయం నాతో టౌన్‌కు రా ... రిజిస్ట్రీ చేద్దువుగాని ... ఏఁవంటావురా" అన్నాడు కరణం కామయ్య.

"అట్టాగే ... బాబయ్యా" అన్నాడు సోములు.

* * *

'అన్నన్నా ... ఎంత ఘోరం ... ఎంత ఘోరం ..." అర్చుకుంటూ వచ్చేడు యగ్గేసం.

"ఏఁవిటయ్యా ... పంతులూ ... ఏఁవిటా కేకలు ... అరపమీద రైతులా ..." విసుక్కున్నాడు కరణం కామయ్య.

"తమరలా అంటే ... ఎలా ... మీరు అసలు విషయం వింటే ఈ రోజు భోజనం చేయటం మానేస్తారు ..." అన్నాడు యగ్గేసం.

'భోజనం మానేసేటంత వార్తేవిటో యి పంతులు ..."

"మన స్కూల్ మేష్టరు పెళ్ళం ... చెఱువుకు నిన్న సాయంత్రం నీళ్ళకెళ్ళింది. నీళ్ళు తెచ్చుకొని వస్తుంటే ఆ పాడు కుక్క ఆ అమ్మాయిని కరచి పారిపోయింది. తెల్లారిసర్కి హరిమంది ... యగ్గేసం.

ఆ వార్త విన్న కరణం కామయ్య కొయ్యబారిపోయేడు ..

ఒక రోజు మేష్టర్ని చూద్దామని మేష్టరు యింటికి వెళ్ళాడు. మేష్టరు యింట్లో లేరని భార్య సమాధానం చెప్పింది. ఆమె వేపు నిగాగ్గా చూసేడు ఆమె అందానికి ముగ్ధుడైపోయేడు. ఆమెను తన వశం చేస్కుందామనుకున్నాడు కరణం కానీ యింతలో యీ పాడు వార్త విన్నాడు కరణం

"వస్తా కరణం బాబూ ... మనసు పాడైపోయింది ..." బాధగా అంటూ వెళ్ళిపోయేడు యగ్గేసం

ఆ సౌభాగ్యపురంలో ... చాలామంది కుక్క కాటు వల్ల మరణించేరు. గ్రామస్తుల్లో అలజడి రేగింది కరణం కామయ్య తలారిని పిల్చేడు –

"వరే – సూరి –"

"ఏఁ బాబయ్యా ..."

"నువ్వు నీ గూడెంలో వాళ్ళు . కల్సి ఆ కుక్క యీ గ్రామంలో ఎక్కడ కనబడేతే అక్కడ చంపండిరా అన్నాడు కరణం కామయ్య.

అలాగే అని వెళ్ళిపోయేడు తలారి సూరి

ఆ తర్వాత ...

వారం గడిచింది ...

వూర్లో ఎవరూ ... కుక్క కాటు వల్ల చావలేదు

కరణం పేరు విని కుక్క పారిపోయిందో ?

లేక కరణం కన్న ఎత్తుకు పై ఎత్తు వేసిందో

చెప్పలేం కాని




ఇటీవల ఆంధ్ర సంస్కృతీ సమితి భువనేశ్వర్‌లో శ్రీ వాడ్రేవు గవర్రాజు (కొవ్వూరు) ఆధ్వర్యాన శ్రీ వెంకటేశ్వర కళ్యాణం అతి వైభవంగా జరిగినది కళ్యాణ వేదికపై పద్మావతీ శ్రీనివాసులని చూడవచ్చు

ఆ సౌబాగ్యంపురంలో కుక్క లేదు

* * *

ఎవరూ కొనని లంకంత పెరడు వున్న ఓ పెంకుటిల్లును ఓ పార్టీకి మాయ మాటలు చెప్పి తన వల్లో వేసుకొని యిల్లు అతనికి కొనిపించి – టౌను నించి వస్తున్నాడు కరణం కామయ్య అతడి పక్కనే వున్నాడు యగ్గేసం వాళ్ళిద్దరి లాల్చీ జేబులు డబ్బుతో బరువుగా వున్నాయ్ వాళ్ళిద్దరి వెనకగా జెమా జెట్టీలాంటి ఇద్దరు వెట్టీలు నడుస్తున్నారు

ఆ సెరువు సూత్తే మాలచ్మిలాంటి బుగత పెళ్లాం గేపకం వస్తున్నాదిరా – విచారంగా అన్నాడు వో వెట్టి

ఔన్రా బంగారంలాంటి ఎల్ల – ఎ సుఖం అనువవించకుండానే పోయిందిరా సాను బూతిగా అన్నాడు కరణం

మాయదారి కుక్క వారం నుంచి వూళ్లో కనపళ్లేదు వూళ్లో మాత్రం అంతా సుఖంగా వున్నారు యగ్గేసం నెమ్మదిగా అన్నాడు

"యెదవ కుక్క కనపళ్లేదు ... కనిపిస్తే సంపేద్దును ..." కసిగా అన్నాడు వెట్టి.

"ఒరే! మరెవరి కుక్క అయినా అయితే ... కరణంగారు చంపించేవారే ... కానీ ఆ కుక్క బాబుగారింట్లో పెరిగిందిరా. ఆ కుక్క అక్కడే తిండి తినేదిరా ... హఠాత్తుగా యింట్లోంచి వెళ్లిపోయింది. ఆ తర్వాత మనుషుల మిద పగబట్టినట్టు వూళ్లో మనుషులను కరచి పిచ్చెక్కిపోయిందిరా – పాపం ..." యగ్గేసం అన్నాడు.

"ఔను పంతులు నువ్వు చెప్పింది నిజమే!" అన్నాడు కరణం.

అంతా మౌనంగా నడుస్తూ వస్తున్నారు ... వాతావరణం నిశ్శబ్దంగా వుంది .. దూరంగా కీచురాళ్లు అరుస్తున్నాయి.

కరణంగారు వేపు చూసేడు యగ్గేసం.

"నీ లాగే నాకూ ఆ కుక్కను చంపాలనే అను-

# ఖలునకు ....

కున్నాను కానీ పెంచిన ప్రేమవల్ల చంపలేక పోయాన్రా అదే మరో కుక్క అయితే కరణం కామయ్య మాట పూర్తవకుండానే ఎక్కణ్నుంచి వచ్చిందో మెరుపులా వచ్చి కుందిరా కరణాన్ని కరచి అదే వేగంతో తుప్పల్లోకి వెళ్ళిపోయింది కరణం కామయ్యగారి పెంపుడు కుక్క

అబ్బా చచ్చేన్రోయ్ వెంకడూ ప్రాణం పోతుందిరా వెళ్లండ్రా దాన్ని చంపండ్రా బాదగా అరిచేడు కరణం

ఎట్టింది బాబు ఎవర్ని సంపాల ?

ఇద్దరు వెట్టీలు ప్రశ్నించారు

కుక్కన్రా

ఎ కుక్కను బాబు ?

మా ఇంటి కుక్కనేరా

ఆ కుక్క యీ వూర్లో నేదు కదా బాబు ?

లేదురా అది ఇన్నాళ్ళూ ఎక్కడో వుండి యివేళ నన్ను యీ చీకట్లో కర్చిందిరా వెళ్లండ్రా – వెళ్లి ... దాన్ని చంపండ్రా ... బాధను ఓర్చుకుంటూ అన్నాడు.

* * *

కరణం కామయ్యగార్ని కుక్క కర్చిందన్న వార్త అనతికాలంలో సౌభాగ్యపురం అంతా ప్లేగు వ్యాధిలా వ్యాపించింది. జనం అంతా కరణంగారి ఇంటిముందు మూగేరు. కొందరు పాత గుడ్డ కాల్చి పొగవేయమన్నారు. కొందరు కుర్రాళ్లు సూదిమందు ఆ వూరి ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాకు లేనందువల్ల మందు తేవడం కోసం పట్నానికి ప్రయాణం కట్టారు.

"మీరు కాస్త వోర్చుకుంటే ... నా ఎడం కాలికున్న పెద్దాపురం చెప్పుతో ... ఆ కాటు మిద ఒక దెబ్బ వేస్తాను ఏమంటారు– యగ్గేసం ముందుకు వంగుని ఎడం కాలు చెప్పు తీయబోయేడు – మంచంమ్మీద పడుక్కున్న కరణం కామయ్య వొద్దన్నట్టుగా చెయ్యి వూపేడు కొందరు మనుషులు వాళ్లకి తెలిసినవి వాళ్లు యితర్లు చెప్పుకుంటే వుంటే విన్న భైరాగి చిట్కాలు వాడమని కరణంగార్కి ఉచిత సలహాలు ఇచ్చేరు

కరణం కామయ్య విషం మింగిన నీలకంఠుడిలా బాదతో కళ్లు మూసుకున్నాడు

ఆ రాత్రి

సౌబాగ్యపురం ప్రజలకు మరో శివరాత్రి అయింది అంతా కరణంగారి యింటి ముందు జాగరం చేసేరు –

తెల్లవారింది

పట్నం నుంచి కుర్రాళ్లు వచ్చి కరణం కామయ్య ఇంటి ముందాగేరు

సూది మందు తెచ్చేర్రా నీర్సంగా అడిగేడు కామయ్య

టౌను అంతా తిరిగేం కరణంగారు అక్కడా స్టాకు లేదంట ... చావు కబురు – క్షమించాలి స్టాకు లేదన్న కబురు చల్లగా చెప్పి వెళ్లిపోయేరు.

అంతలో ...

వేగంగా అక్కడికొచ్చేరు కరణంగారి వెట్టీలు

"ఏంవిట్రా – ఆ కంగారు ...?" ఆత్రంగా ప్రశ్నించేడు యగ్గేసం –

"బాబూ ... ఆ ముండా కుక్క ..." ఆగేడు ఒక వెట్టివాడు.

"వూఁ – దొరికిందా – చంపేసేరా ...?" ప్రశ్నించేడు కరణం.


"నేదు బాబు ... మేము దాన్ని సంపకుండానే అదే నెత్తురు కక్కుని పోలమ్మ గుడి కాడ సచ్చి పడి వుంది బాబయ్య ... పీడ వొదిలిపోనాది" సంతోషంగా చెప్పేడు వెంకడు.

కరణంగారి – కుక్క కాటువల్ల సౌభాగ్యపురం ప్రజలు మరణించేరు –

కరణంగార్ని కరచి ... కుక్క చచ్చిపోయింది –

## అంకితం :–

మా గురువుగారైన శ్రీ అంగర వెంకట కృష్ణారావుగార్కి కృతజ్ఞతలతో –రచయిత



శ్రీరాజలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్

పచ్చని కాపురం

నిర్మాత: మిద్దే రామారావు దర్శకత్వం: తాతినేని రామారావు